



[తను విద్యాధికురాలై వుండికూడ విద్యావతిని కోడలుగా తెచ్చుకోడానికి ఆమె నిరాకరించింది. ఎందుకో...]

‘సుజా – పెళ్ళికూతు రెలాఉంది ?’

కారులోంచి దిగి లోపలికొస్తూ అడిగాడు రామనాథం.

‘ఆ పిల్ల ఎమ్. ఏ. చదివిందని ముందే ఎందుకు చెప్పలేదు నాతో–’ విసవిసా వెళ్తూ అన్నది సుజాత.

‘నాన్నగారు చెప్పేరనుకొని నేను చెప్పలేదమ్మా. ఏం నాన్నా మీరు చెప్పలేదా’ తండ్రి వెనకాలే వస్తున్న మధు ఆశ్చర్యపడుతూ అడిగాడు.

‘ఓహో – ఎమ్. ఏ. చదువుతున్న పిల్ల అని తెలిస్తే యింకాస్త ఫ్యాషనబుల్ గా తయారై రావాలని మీ అమ్మ కోరిక కాబోలురా మధూ. ఫరవాలేదులే సుజా ఈసారి వెళ్ళేటప్పుడు ఆ పని చేద్దుగాని’ హాస్యమాడుతూ బట్టలు మార్చుకుందు కెళ్ళిపోయాడు రామనాథం.

‘క్షమించమ్మా ఏమిటో ఆ విషయం చెప్పటం మర్చిపోయాను. ఇంతకీ ఆ పిల్ల నీకు నచ్చలేదమ్మా. ఎమ్. ఏ. చదివానని ఏమైనా గర్వంగా కానీ ప్రవర్తించలేదు కదా’ మధు తల్లిని సమీపిస్తూ అడిగాడు.

‘పిల్ల నచ్చకేం నాయనా అన్నీ నచ్చాయి కానీ అంత విద్యావతి నా కోడలు కావటం నా కిష్టంలేదు.’ గబగబా మేడమీద కెళ్ళిపోయింది సుజాత. నిశ్చేష్టుడయ్యాడు మధు. ఎంత సంకుచితతత్వం కలది అమ్మ ! పైగా అమ్మేం తక్కువ చదివిందా ? బి. యె. పాసయింది. తాను విద్యావతయి ఉండికూడా ఎదుటివారు కాకూడదనే మనస్తత్వ మెలాగ ఉంది తన తల్లికి ? ఛీ – స్త్రీలంతా యింతే కాబోలు. ఈతి అసూయాపరులు. మధు యువక హృదయంలో తుపాను చెలరేగింది.

* * *

రచన:

**రత్నమహీధర్**

“అందరూ ఏమంటున్నారో తెలుసా సుజా” మెల్లగా నవ్వి అంది రాధ కిటికీ దగ్గర నిలబడి దూరంగా చూస్తున్న సుజాత ప్రశ్నార్థకంగా చూసింది. . రాధ సుజాత ముఖంలోకి చూస్తూ కొన్ని క్షణాలు మాట్లాడలేకపోయింది, ఆమె ముఖం గతానికి ప్రతిబింబంలా ఉంది.

‘ఏమంటున్నారు’ అంది రాధ కళ్ళలోకి గుచ్చిచూస్తూ.

‘సుజాతకు చదువుకున్న పిల్ల కోడలుగా రావటం ఎందు కిష్టంలేదు. చాకిరీ చెయ్యదనా ? లేక మరేదేనా కారణముందా ? అని’ హేళనంగా నవ్వుతూ అంది.

‘ఏం చెప్పావు ’

‘అబ్బే ఏంలేదు. తనూ చదువుకుందికదా అలా ఎందుకనుకుంటుంది అని అన్నాను’ నేలచూపులు చూసింది.

‘నమ్మారా’ కాస్త కఠినంగానే అడిగింది సుజాత.

ఎవరు నమ్మినా నమ్మకపోయినా బాధలేదు సుజా, నీ కొడుకు మధునిచూస్తే జాలేస్తోంది. అసలు సంగతి చెప్పక ఎందుకలా బాధపెడ్తా వతన్ని’

‘గత స్మృతులు నాలోని అంతర్వాహినిని ఎందుకు రేపుతావు రాధా. నన్ను మర్చిపోనివ్వు’ భాష్పపూరితాలైన నేత్రాలను వాల్చేసింది సుజాత.

‘పిచ్చి సుజా. మనసులో ఉన్నవి ఎలా మర్చిపోగలవు. నీ జీవితం అలా అయిందని అందరినీ ఆ అద్దాలగుండా ఎందుకు చూస్తావు? కాలం మారిపోయింది నా మాటవిను సుజా’

‘రాధా నన్ను మార్చడానికి ప్రయత్నించకు. కాలం మారినా మనుష్యుల తత్వాలు మారలేదు. పులిపిల్ల కడుపున మేక పుట్టదు. ఆ తండ్రికి కొడుకుకాడా మధూ. ఆయన యిచ్చిన ట్రెయినింగేకద వీడికి సంక్రమించేది ? తండ్రిచూడని వ్యక్తిత్వం కొడుకెలా చూడగలడు రాధా ఎలా చూడగలడు ? తెలిసి ఒక అమాయకురాలిని బలిచెయ్యటం నా కిష్టంలేదు.’ మంచంమీదపడి ఏడుస్తూన్న సుజాతను వదలి వెళ్ళిపోయింది రాధ నెమ్మదిగా.

భారహృదయంలో గతస్మృతులు తిరుముకు వచ్చాయి.

‘రామనాథం తన జీవితంలో ప్రవేశించటం యింతటి విషాదానికి దారితీస్తోందని, రాబోయే తరానికి బాధాకరంగా ఉంటుందని కలలోనయినా ఊహించలేదు.

ఆ రోజు తనకు బాగా గుర్తు రామనాథం తనని చూట్టానికి వచ్చాడు. చదువుకున్న పిల్ల కావాలని మొదటనుంచీ భీష్మించుకూర్చున్నాడట. ‘అబ్బ ఎంత అందంగా ఉన్నాడు ?’ మురిసిపోయింది.

‘సుజా కొట్టేవే ఛాన్స్. చదువు విలువ తెలిసినవాడు వచ్చాడు నీఅదృష్టం’ హాస్యాలు పట్టించింది రాధ.

వైభవంగా జరిగింది పెళ్ళి.

(తరువాయి 16 వ పేజి)

తన అయిదుగురు కొడుకులనూ అశ్వత్థామకు బలిచ్చుకొంది ద్రౌపది!

ఒక్క కొడుకూ చావగా, శిరచ్ఛేదన శిక్ష దాకా వచ్చి, అంతలో తప్పింది ఆపద, చంద్రమతికి!

నిషాదుని చేతిలో, దొంగల గుంపులో చిక్కి అవస్థలపాలైంది దమయంతి!

నలుడు తిరిగి పుష్కరుని ఓడించి, దమయంతిని చేబట్టి, రాజ్యాన్ని సంపాదించుకున్నాడు.

హరిశ్చంద్రుడు ఆడినమాట నిలబెట్టుకొని భార్యాబిడ్డలతో సహా కలిసి విజయం సాధించాడు.

రాముడు యుద్ధంలో రావణుని వధించి, సీతను సాధించాడు.

ధర్మజుడు యుద్ధంలో కౌరవులను జయించి రాజ్యాన్ని సాధించాడు.

రామునికీ, ధర్మజునికి ఆ అదృష్టం చిరకాలం నిలువలేదు.

అపవాదుకు రోసి, సీతను, నిండు చూలాలిని ఎడబాసాడు రాముడు. సీత భూగర్భంలో చేరిన తరువాత, సీతావియోగ దుఃఖంతో లవకుశులకు పట్టంకట్టి, తాను సోదరసమేతంగా సరయూ నదిలో శరీరత్యాగం చేసాడు.

ధర్మజునికి అత్యంత ఆప్తుడూ, హితుడూ అయిన కృష్ణుడు మరణించాడు. బంధు, మిత్ర, కుమారులందరూ యుద్ధానికి బలి అయ్యారు. కృష్ణవియోగం గోరుచుట్టుపై రోకలిపోటులా తగిలింది.

పరీక్షిత్తుకు పట్టంకట్టి, ధర్మజుడు సోదర సమేతంగా మహాప్రస్థానయాత్రకు సోదరులతో పాటు వెళ్ళాడు.

నలుగురి జీవితాల్లో నాలుగు సందేశాలు:

యతో ధర్మస్తతో జయః!

సత్యమేవ జయతే!

ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే!

శరీరమాద్యం ఖలుధర్మసాధనం:

---

## ★ వ్యక్తిత్వం ★

(18 వ పేజి తరువాయి)

అత్తవారింటికెళ్ళి అక్కడినుంచి రామనాథం పనిచేస్తున్న ఊరొచ్చేసింది.

పెద్ద యిల్లు. తిరగటానికి కారు. బతికాను వెధవ కాలేజీకి తప్ప వీధిలో కెళ్ళనిచ్చేవాడు కాదు నాన్న. అందుకే ఎంతమంచి పెళ్ళికొడుకు లొచ్చినా ఆడదాని వ్యక్తిత్వం గుర్తించే వాడయితేనే చేసుకోవాలని నిరాకరించింది.

చదువుతున్నప్పుడూ చదువయాక కూడా తను ఒక సమితికి ఏ సెక్రటరీగాను ఉంటూ పేరు తెచ్చుకోవాలనీ, సంఘంలో పలుకుబడి కల ఆడదానిగా చెలామణీ అవాలనీ కలలు కనేది. గడప దాటడానికి సవా లక్షప్రశ్నలు వేయందే పర్మిషన్ నిచ్చేవాడు కాదు నాన్న. ఆ యింట్లో అమ్మ నామమాత్రమే. పైగా బి. యె. పాసయేవు ఏం చేస్తున్నావని ఎవరేనా అడిగితే "అబ్బే ఏంలేదు యింట్లోనే ఉన్నాను" అని చెప్పమని నాన్నగారి ఆజ్ఞ. తన మనసులో ఏం కోరికలున్నాయో, తనకీ ఒక మెదడంటూ ఉండి ఆలోచించే శక్తి ఉందని ఆయనకి కల్లోకూడా ఎప్పుడూ తట్టలేదు. తన మనసులో ఉండే రకరకాల ఆశయాల మాలను తెంపేయటమే తెలుసాయనకు. 'మీ అమ్మ చూడు ఎంచక్కా నెలల తరబడి వీధులో కెళ్ళపోయినా ఉండగలదు' అంటూ గొప్పగా అనేవారు.

'అది అలవాటు చేసుకొందికి, కోరికలను అణచుకొందికి ఆమె ఎంత క్షోభపడ్డదో నీకేం తెలుసు నాన్నా. అయినా ఆ కాలంవేరు. నేను ఈ కాలపు పిల్లను. పైగా చదువుకున్నదానను (చెప్పించటం మీ పొరపాటే) నేనలా ఎలా ఉండగలను' అని అందామనుకునేది తను.

హమ్మయ్య యిన్నాళ్ళకు తాను స్వేచ్ఛాజీవి అయ్యింది. పెళ్ళయిన తొలిరోజులు కాబట్టి కొత్త సంసారం దిద్దుకోటంలోనూ. భర్త మెప్పును పొందటానికి ప్రయత్నాలలోను ఆర్నెల్లు తెలీకుండా గడిచింది, ఆ రోజు రామనాథం ఆఫీసు కెళ్ళాక ఏదో పేపరు చూస్తూ కూర్చుంది. అందంగా అమర్చిన యింట్లో చేయటానికే పనీలేదు. దానికి తోడు ఈ మధ్య యిద్దరు పనివాళ్ళు దొరికితే పెట్టాడు రామనాథం. ఆ రోజు టైము ఎంతకీ గడవలేదు ఎక్కడికేనా వెళదామా అంటే కారులేదు అదేమిటో ఎక్కడికేనా కార్లోనే వెళ్ళాలన్న తత్వం ఆయనది. కొన్ని యుగాల తరవాత సాయంత్రం అయినట్లనిపించిందది. వంట పూర్తిచేసి ముస్తాబయింది. ఇంతలో ఆయన రానేవచ్చారు. ఓ గంటయాక 'ఏమండీ ఎక్కడికేనా వెళ్దామా' అంది.

'నిన్న వెళ్ళాంకద సుజా.' రామనాథం జవాబు.

'అబ్బ ఏపనీలేక, ఏమీ తోచక యింట్లో యింట్లో పొద్దే పోవటంలేదండీ'

'బాగుంది ప్రపంచంలో ఆడవాళ్ళంతా ఎలా ఉంటున్నారు. అలాగే నువ్వూను'

త్రుళ్ళిపడ్డది. ఏమిటి తను విన్నది.

ఆ రోజు సంభాషణలా ఆగిపోయింది.

* * *

రాను రాను సుజాతకు జీవితమంటే విరక్తి కలుగసాగింది. రామనాథానికి ఆమెంటే పంచప్రాణాలు. తను తెచ్చిన ఖరీదయిన చీరలు, నగలూ అలంకరించుకోమని వేధించేవాడు. నెలకోసారి తనతో సినిమాకు తీసుకెళ్ళేవాడు. అన్నీ ఉన్న సుజా తనుచూసి అదృష్టవంతురాలు అనేవారందరూను.

కానీ - కానీ - సుజాత అదృష్టవంతురాలు కాదు. పరమ దరిద్రురాలు ఆమె బానిస - తోలుబొమ్మ - భర్త ఎలా చెప్తే అలా నడచుకోవాలి, తండ్రి ఎలా ఆడుకోవాలనుకుంటే అలా వెయ్యాలి. సుజాతకు మెదడులేదు. ఆలోచించుకునే స్వాతంత్ర్యం లేదు. ఆమెకు తోచినట్లు చేసే జీవితంలేదు—

ఈ ఆలోచనలు తన మెదడులో వేళ్లు నాటుకొని మహా వృక్షమైపోయింది.

'సుజా- యిదెలావుంది చూడు' రామనాథం ఆమెను దగ్గరికి తీసుకున్నాడు. ధగ ధగా మెరిసిపోతున్న రాళ్ళ నెక్లెను.

గబగబా కొక్కెంతీసి ఆమె వెనకగా వచ్చి మెడలో పెట్టాడు.

'ఎందుకింత ఖరీదు గిప్పుడు'

'అదేమిటి సుజా. ఈ సమయంలో ఆడవాళ్ళను ఏన్నో కోర్కెలుంటాయట. మరి మరి తీర్చొద్దూ?' తల నిమురుతూ అన్నాడు.

'కోరికలు- నగలు, చీరలు, అవేనా, కోరికలు! అవైనా తన యిష్టమైనవి కొనుక్కోలేదు. కోరిక తీరుస్తారుట. నా యిష్టమైన చీర కట్టుకొని నా కిష్టమైన స్నేహితులింటికి ఒక్కర్తినీ గాలిలో తేల్తూ వెళ్ళాలనుంది నా కమిత యిష్టమైన ఎమ్. ఏ. చదవాలనుంది నా కిష్టమైన ఉద్యోగం చెయ్యాలనుంది. నా యిష్టమొచ్చినట్టు ఉండటానికి రెండురోజులన్నా అనుమతిస్తారా ఇవి యివే, నాకోరికలు అంతే కాని ఈ ఉరిత్రాడు కాదు, తీరుస్తారా" నోటి దాకావచ్చి ఆగిపోయాయి సుజాతకీ మాటలు, సుజాతా ఆడదానికి వ్యక్తిత్వం లేదు. లేదు. లేదు.

ఏడుస్తూ నిద్రపోయిన సుజాతను కొడుకు అమ్మా అని పిలవటంతో తెలివి వచ్చింది.

'ఏం నాయనా'

'ఏమాలోచించావమ్మా'

'మధూ. ఎన్నిసార్లు చెప్పాలి నీకు, చదువుకున్న ఆడదానికి వ్యక్తిత్వం ఎక్కువనాయనా ఆమె మనసులో అనేక రకాల కోరికలుంటాయి. పురుషుడు ఈ ఆధిక్యతను సహించలేడు. చదువువల్ల మనోవికాసం, దానివల్ల తెగింపు వస్తుంది. కాబట్టి చదువుకోకుండా పల్లెటూరిలో పెరిగిన బీదపిల్లవుతే ఆత్మను సులభంగా చంపుకోగలదు. ఇంత క్షోభ అవసరముండదు వెళ్ళు' ఆజ్ఞాపించింది

'అమ్మ మనస్తత్వమేమిటో అంతుపట్టని మధు నిజమే ఎంత చదువుకున్నా ఆడదానికి "కామన్‌సెన్సు" ఉండదు అనుకొంటూ వెళ్ళిపోయాడు. ★

## ★ చేదు నిజం ★

(12 వ పేజి తరువాయి)

ఆలోచనలకు అంతరాయం కలిగింది. "నే నడిగేదేమిటి, నువ్వు చెప్పేదేమిటి?" అన్న ప్రశ్న నన్ను మత్తులోనుండి మేల్కొల్పింది. బొను దగ్గరపడుతున్నది నేను ఆమెను ఒక్క ప్రశ్నకూడా వేయలేదు, ఇంతవరకూ "అయితే, అప్పట్నుంచీ ఏం చేస్తున్నావు? బియ్యే ఎంతవరకు వచ్చింది? ఫస్టొయిరా?" అని అడిగాను. ఆమె నవ్వింది. 'లేదు, మానేశాను అప్పుడే'. 'పెళ్ళయిందా?' రెండు గంటలు కలిసి బస్సులో ప్రయాణంచేస్తే, ఇప్పటికి అడిగానని కాబోలు నవ్వింది కాని ఆ నవ్వులో ఇదివరకటి రత్నాలులేవు. 'పెళ్ళి చేసుకోలేదు, నీవంటివాడు మరొకడు దొరకలేదు!' సిగ్గుతో తలవంచుకున్నాను. ఆమె ముఖంకేసి చూడలేక అడిగాను, 'మరి ఏమి చేస్తున్నావు?' 'నర్సు ట్రయినింగయ్యాను. ఇప్పుడు ఇక్కడే జనరల్ హాస్పిటల్‌లో పని చేస్తున్నాను." బుర్ర తిరిగిపోయింది 'లక్షాధికారిణియైన ఆమె నర్సుగా పనిచేస్తోందా? పైగా నావంటివాడు దొరకక పెళ్ళిచేసుకోలేదా? ఇదేమిటి?' ప్రశ్నలతో మథనపడుతూ కూర్చున్నాను. బస్సు గమ్యం చేరింది. ఇద్దరి గమ్యమూ అదే. కాని ఆమె అటు, నేను ఇటు. 'మరి ఉంటాను, హాస్పిటల్‌కు వస్తే కలుసుకోవచ్చుగా?' 'తప్పక!' సుజా వెళ్ళిపోయింది. ఒకప్పటి నా జీవనజ్యోతి ఆమె. కాని, ఇప్పుడు! ఎంత తేడా? ఇంతకూ రమణికి ఎలా ఉన్నదో?' అడుగడుగునా అనుమానాలు పీడిస్తున్నవి, సుజాతకు చేసిన అన్యాయం రమణిపట్ల నాకు ఆందోళనను పెంచాయి. అస్పత్రికి చేరేసరికి మామయ్య ఎదురువస్తున్నారు, 'ఆడపిల్లోయి!' నవ్వుతున్నాడు. హాయిగా నిట్టూర్చాను. నర్సింగ్ హోమ్‌లో తల్లీ పిల్లలను చూశాను, డాక్టరు అక్కడనే ఉన్నది. ఆమెకు కృతజ్ఞతచెప్పి బయటకు వచ్చాను. అమ్మ ఏవో పోలికలు చెబుతున్నది. బిడ్డను గురించి.

రాత్రి చాలసేపటివరకు నిద్ర పట్టలేదు. నావంటివాడు దొరకక పెళ్ళిచేసుకోని ఆమె కన్నుల ముందు నిలిచింది, నేను పెళ్ళిచేసుకొని నా బ్రతుకు నేను బ్రతుకుతున్నాను. కాని ఆమె? ఇలా ఉన్నది. ఏమైనా నామాట కాదనదు. ఆలోచన్లు ఆపుచేసి తమ్మునికి ఉత్తరం వ్రాశాను.

◆ ◆ ◆

నిజం, సుజా ఎంత మంచిది! అన్నాళ్ళు నేను తనతో కల్సి తిరిగినా తనపై చనువు తీసుకోనీయలేదు మా వివాహం ఖాయమని ఆమె నమ్మింది కాని, తనపై అధికారాన్ని అప్పటివరకు ఇవ్వనన్నది తమ్ముడు రాజు సుజాతను చేసుకొంటే ఎంతో సుఖపడతాడు, ఆమెకుకూడా నేను చేసిన అన్యాయం ఈ విధంగా సమసిపోతుంది.

అలా అనుకొన్న తర్వాత తెల్లవారుఝామున హాయిగా నిద్రపోయాను. మర్నాడు సుజాతను కలుద్దామనుకొన్నాను కాని, వీలుపడలేదు ఊరువెళ్ళి వచ్చాను. రమణిని ఇంటికి తీసుకువెళ్ళ వచ్చునన్నది, డాక్టరు. సుజాతతో పెళ్ళివిషయం మాట్లాడదామని వెళ్ళాను. అప్పుడే డ్యూటీ అయిన సుజా నేను నర్సింగ్ హోం నుండి ఇంటికి కల్సి వెళ్ళాము, ఇంట్లో ఆమె, వంటమనిషి ఇద్దరే ఉన్నారు, ఆమె గదిలోగల పుస్తకాల దొంతర్లు నా జీవితాన్ని, నన్ను పరిహసించాయనిపించింది.

"మీ ఆఫీసులో ఎంతమంది పనిచేస్తున్నారు"— ఒక మిత్రుడు అడిగాడు మేనేజరును.

"ఎంతమందోనా సగము పై చిలుకు" అన్నాడు మేనేజరు తాపీగా.